వేగుచుక్క

# పోలీసు కస్టడీలో ఉన్న సంపత్ గుండెపోటుతో మృతి.








**సీపీ సాయి చైతన్య వెల్లడి.**

**పెద్దపల్లి జిల్లాకు చెందిన సంపత్?(32) పోలీస్? కస్టడీలో మృతి.**

**పోలీసులు కొట్టడం వల్లే మృతి చెందాడని బంధువుల ఆందోళన.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 14:**

పోలీసు కస్టడీలో ఉన్న సంపత్? (32) గుండెపోటుతో మృతి చెందినట్లు నిజామాబాద్ సీపీ సాయి చైతన్య స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన అధికారిక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన సంపత్(32) పోలీస్ కస్టడీలో మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే పోలీసులు కొట్టడంతోనే చనిపోయాడని కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. దీనిపై సీపీ క్లారిటీ ఇచ్చారు. సంపత్? జగిత్యాలలో మ్యాన్?పవర్? కన్సల్టెన్సీ నిర్వహించేవాడని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతను థాయ్‌లాండ్, మయన్మార్, లావోస్‌లకు పంపించి అక్కడ బానిసలుగా మార్చేవాడని చెప్పారు. మోసపోయిన బాధితుల ఫిర్యాదు మేరకు నిజామాబాద్?లో కేసు నమోదు అయిందని వివరించారు. దీంతో నిందితుడి అరెస్ట్? చేయగా.. కోర్టు రిమాండ్ విధించిందన్నారు. తదుపరి విచారణ నిమిత్తం తమ కస్టడీలోకి తీసుకున్నట్లు తెలిపారు.

**12న పోలీస్ కస్టడీకి**

సంపత్?ను ఈ నెల 12న పోలీస్? కస్టడీకి తీసుకున్నట్లు సీపీ వివరించారు. నిందితుడు తాను నేరం చేసినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. గురువారం విచారణ నిమిత్తం జగిత్యాలలోని కన్సల్టెన్సీకి తీసుకెళ్లి మధ్యవర్తుల సమక్షంలో నిందితుడి ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ ప్రక్రియ అంతా పారదర్శకంగా చేపట్టామన్నారు. జగిత్యాల నుంచి వచ్చాక గురువారం రాత్రి సంపత్?ను సురక్షితంగా నిజామాబాద్ సిసిఎస్ కి తరలించామని తెలిపారు. అయితే రాత్రి 10:10 గంటల సమయంలో తనకు ఛాతిలో నొప్పి వస్తోందని సంపత్? చెప్పడంతో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. ఆ సమయంలో సంపత్? నడుచుకుంటూ ఆస్పత్రి లోపలికి వెళ్లిన దృశ్యాలు సీసీ టీవీలో రికార్డు అయ్యాయని తెలిపారు. సుమారు 10:29 గంటల సమయంలో సంపత్? గుండెపోటుతో మృతి చెందినట్లు చెప్పారు. ఈ మేరకు వన్? టౌన్? పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వివరించారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించామని చెప్పారు. దీనిపై మానవ హక్కుల కమిషన్‌కు కూడా ఇప్పటికే నివేదిక అందించామన్నారు.

# అరుదైన వ్యాధితో బాధపడుతున్న నిఖిలేష్ ను ఆదుకోండి.

**దాతలకోసం ఎదురుచూస్తున్న కుటుంబీకులు.**

**ఎంపీఏఎల్ వ్యాధితో బాధపడుతున్న నిఖిలేష్ .**

**రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర నాయకుడు ఆర్థిక సహాయం.**



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 14:**

ఎంపీఏఎల్ వ్యాధితో నిఖిలేష్ అనే బాలుడు బాధపడుతున్నాడు. హైదారాబాద్ లో చికిత్స పొందుతున్న నిఖిలేష్ ను రెడ్డి ఐక్య వేదిక స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నిజామాబాద్ జిల్లా , వేల్పూర్ మండలము, పచ్చల నడికుడ గ్రామానికి చెందిన ముస్కు నవీన్ కుమారుడు ముస్కు నికిలేష్ అరుదైన వ్యాధి సోకింది. పదేళ్ల వయస్సు గల నికిలేష్ కు కొన్ని నెలలుగా మిక్స్‌డ్ ఫీనోటైప్ ఆక్యుట్ లూకీమియా రోగంతో బాధపడుతున్నారు. ప్రస్తుతం యశోదా హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా,ఇప్పటి వరకు వారి తల్లితండ్రులు సుమారు రూ. 12 లక్షల వరకు ఖర్చు చేసారు. కానీ, వచ్చే కొన్ని రోజుల్లో మరింత చికిత్స కోసం రూ. 60 లక్షల అవసరం అవుతుందని కుటుంబీకులు తెలిపారు. ఈ నిరుపేద కుటుంబానికి చెందిన నికిలేష్ చికిత్స కోసం దాతలు సహాయం చేయాలని కోరారు. ముస్కు నిఖిలేష్ కు చికిత్స కోసం సహాయ సహకారాలు అందించదల్చినవారు 9494719197 ఫోన్ నెంబర్ కు సంప్రదించి సహాయం చేయగలరని మనవి.



**మారుతీనగర్ లో హెూలీ సంబరాలు.నగరంలోని మారుతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెూలీ పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గడ్డం సతీష్ రెడ్డి, కోశాధికారి హేమంత్ కుమార్, ఉపాధ్యక్షులు గీతా సాయి రెడ్డి, స్నేహ, కాలని వాసులు పాల్గొన్నారు.**



బీజేపీ కార్యాలయంలో.....

# నగరంలో ఘనంగా హోళీ సంబరాలు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 14**

జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్రజలందరూ హెూళీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ సంబరాల్లో పాల్గొన్నారు. బిజెపి కార్యాలయాల్లో నిర్వహించిన సంబరాల్లో అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ పాల్గొన్నారు. అలాగే వివిధ కాలనిలో, అపార్ట్మెంట్ లలో ప్రజలందరు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు.





న్యూ హౌసింగ్ బోర్డు కాలనిలో....



ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో.......

# కన్న తల్లిని హత్య చేసిన కూతురు.

**భర్తతో కలిసి ఘాతుకం. ఆనారోగ్యంతో మృతి అంటూ నమ్మించే ప్రయత్నం.**



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 14:**

కట్టుకున్న భర్తతో కలిసి కన్న తల్లిని హతమార్చిన సంఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాగారం ప్రాంతంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నాగారం ప్రాంతంలోని 300 క్వార్టర్స్ కు చెందిన విజయలక్ష్మి గత నాలుగు సంవత్సరాలుగా కూతురు సౌందర్య ఇంట్లో ఉంటుంది. గతకొన్ని రోజులుగా తల్లి విజయలక్ష్మి తమ ఇంటి విషయాలలో జోక్యం చేసుకుంటూ తమకు ఇబ్బందిగా మారిందని, అన్నింటికీ అడ్డుగా వస్తుందని భావించినా కూతురు, తన భర్త రమేష్ తో కలిసి ఎలాగైనా ఆమె అడ్డు తొలగించుకోవాలని అనుకుంది. అందులో భాగంగా ఈనెల 12 న విజయలక్ష్మి నిద్రిస్తున్న సమయంలో ఆమె ముఖంపై తలగడదిండుతో నొక్కి, చేతులతో గొంతు పిసికి తల్లిని హతమార్చింది. ఆనారోగ్యంతో మృతి అంటూ నమ్మించే ప్రయత్నం చేశారు. కానీ పోలీసుల విచారణలో నిజం వెల్లడి కావడంతో తల్లిని చంపిన కూతురు సౌందర్య, అల్లుడు రమేష్ ను శుక్రవారం ఉదయం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసును ఛేదించిన నార్త్ రూరల్ సీఐ శ్రీనివాసు, టౌన్-5 ఎస్ఐ గంగాదర్ ను నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి అబినందించారు.





**వేగుచుక్క న్యూస్: నకిరేకల్ లో ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో జరిగిన హెూలీ వేడుకలకు భారీగా హాజరైన నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు.**



ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో.......

వేగుచుక్క

# ఘనంగా "నలంద"
# 21 వ వార్షికోత్సవ సంబరాలు.
















**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, మార్చి 14:**

పట్టణంలోని మామిడిపల్లి లో గల నలంద హై స్కూల్ 21 వార్షికోత్సవం సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్మూర్
ఎంపీఐ వివేకనంద రెడ్డి, ఎంఇఓ. పింజా రాజ గంగారం, ఈ అభ్యాస అకాడమి వ్యవస్థాపకులు డాక్టర్ భువనగిరి పాణి పవన్ శాస్త్రి పాల్గొన్నారు. ముఖ్య అతిథులు ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి గొప్ప గొప్ప వ్యక్తుల జీవితాలను ప్రేరణగా ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆర్మూర్ పట్టణంలో హైదారాబాద్ స్థాయి నాణ్యమైన విద్యను అందిస్తున్న నలంద యాజమాన్యం అభినందనీయం అన్నారు. నలంద పాఠశాల 21 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నలంద యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

**"జబర్దస్త్" ఫేమ్ యాక్టర్స్ సందడి.**

జబర్దస్త్ ఫేమ్ యాక్టర్స్ ఇమ్మానుయేలు నూకరాజు మరియు ప్రత్యూష చామంతి సీరియల్ యాంకర్, వినిత రెడ్డి- జానకి రామయ్య గారి మనవరాలు మరియు ఆర్మూర్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నలంద యాజమాన్యం ప్రసాద్, సాగర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు, మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**అలరించిన "సాంస్కృతిక" కార్యక్రమాలు.**

నలంద విద్యా సంస్థ 21 వ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శ్రీనివాస కళ్యాణ ప్రదర్శనతో దేవుని పట్ల ఏ విధంగా భక్తి ఉండాలో, ఏకలవ్య ప్రదర్శనతో గురు, శిష్యుల మధ్య సత్సంబంధం ఏ విధంగా ఉండాలో, మరియు మగువా- మగువా నాట్య ప్రదర్శనతో స్త్రీల పట్ల ఏ విధంగా నడుచుకోవాలో, చేసినటువంటి ప్రతి నాట్య ప్రదర్శనలో ఒక చక్కటి మెసేజ్ సమాజానికి ఇవ్వడం జరిగింది. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికీ పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.

- **ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యసించాలి.**
- **ఎంపీఐ వివేకనంద రెడ్డి, ఎంఇఓ. పింజా రాజ గంగారం, ఈ అభ్యాస అకాడమి వ్యవస్థాపకులు డాక్టర్ భువనగిరి పాణి పవన్ శాస్త్రి పిలుపు.**
- **పాల్గొన్న పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్.**
























